పత్రికా ప్రకటన

విఎంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాన్ పై సమీక్ష

మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, నవంబర్ 20: విజయనగరం జిల్లాలో విఎంఆర్డిఏ(విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ ) పరిధి లో గల 16 మండలాలకు సంబంధించిన పెరెస్పెక్టివ్ ప్లాన్ పై జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశం 22వ తేదీన విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యలయం లో ఉదయం 10 గంటలకు అధికారులతోనూ, మధ్యాహ్నం 3 గంటలకు ప్రజా ప్రతినిధులతోనూ ఉంటుందని అన్నారు. లీ అసోసియేట్స్ ఆధ్వర్యం లో జరుగుతున్న ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ ఫర్ 2051 నందు ప్రాంతీయ వృద్ధి వ్యూహాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, విస్తృత జనాభా అంచనా- విస్తరణ, విస్తృత నిర్మాణ ప్రణాళిక, రవాణా వ్యూహాలు, వనరుల పరిరక్షణ, తీర ప్రాంత జోన్ నిబంధనలు, విపతుల నిర్వహణ వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికల ద్వారా భవిష్యత్తు అభివృద్ధిని చూపే తదితర అంశాలు ఉంటాయన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి 16 మండలాల్లో 2209.84 చ.కి.మీ ల పరిధి లో నున్న 521 గ్రామాలకు, నెల్లిమెర్ల నగర పంచాయతీ, విజయనగరం మున్సిపాలిటీ కు సంబంధించిన పెరెస్పెక్టివ్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఈ సమావేశం లో వివరించడం జరుగుతుందని , అనంతరం అధికారుల, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను, సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కమిషనర్ కొటేశ్వర రావు కోరారు.

జారీ: పి. ఆర్.ఓ, విఎంఆర్డిఏ

జారీ: పి. ఆర్ ఓ, విఎంఆర్డిఏ